క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో ఆధార్ డ్రైవ్



నెల్లూరు సిటీ: బీవీనగర్‌లోని మిషన్ ఫర్ చారిటీ వృద్ధాశ్రమంలో ప్రత్యేక ఆధార్ నమోదు డ్రైవ్‌ను గురువారం నిర్వహించారు. ఆర్డీఓ అనూష, రూరల్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ పాల్గొని, వృద్ధులకు ఆధార్ నమోదు చేయించారు. ఆశ్రమంలో మొత్తం 47 మంది అనాథ వృద్ధుల కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

వాకర్స్‌కు మాత్రల కిట్ పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గుండెపోటు ప్రాథమిక చికిత్స మాత్రల కిట్‌ను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిలారి శ్రీనివాసులు నాయుడు, గువ్వల నారాయణరెడ్డి మాట్లాడుతూ శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేతలు బయ్యా వాసు, బయ్యా రవి సహకారంతో కార్డియాలజిస్ట్ సీఎస్ శ్రీనివాసరాజు సూచనలతో వాకర్స్‌కు 500 కిట్లు పంపిణీ చేశామన్నారు. అసోసియేషన్ కోశాధికారి మాగంటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ 203 ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్యనాయుడు, బెల్లం చెంచయ్య, నసీర్ అహ్మద్, బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కె.వెంకటరమణ, బి.భాస్కరనాయుడు, రత్నయ్య, యు.గోవర్ధన్, మహేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు సిటీ: అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని 108 సాయంతో ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు రెవెన్యూ అధికారులు వేదాయపాళెం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సుందరయ్య కాలనీ సమీపంలోని జాతీయ రహదారి పక్కన గుర్తుతెలియని వ్యక్తి(35) అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. 108 సాయంతో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 25న మృతిచెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆక్రమణలపై చర్యలు

వెంకటాచలం : మండలంలోని కనుపూరు చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆక్రమణల కారణంగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఇటీవల ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. దీంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కనుపూరు చెరువు విస్తీర్ణం చుట్టూ జేసీబీ యంత్రంతో తవ్వించి, హద్దులు ఏర్పాటు చేస్తున్నారు.

రామలింగేశ్వరుని హుండీ కానుకల లెక్కింపు

విడవలూరు: మండలం రామతీర్థం గ్రామంలో కొలువైన రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపును ఈఓ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.4,18,853లు వచ్చిందన్నారు. గతేడాదితో పోల్చుకుంటే రూ.3,851 రాబడి తగ్గిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బెల్లం కొండ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లికి విశేష పూజలు



విడవలూరు: విడవలూరు గ్రామ దేవతగా కొలువైన అంకమ్మతల్లికి 14వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అర్చకుడు కొర్నా గిరి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం పూలంగా సేవ గావించారు. రాత్రి పల్లకిసేవను వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయకర్తలుగా డాక్టర్లు సాయిబాబా- మస్తానమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూ కేటాయింపులపై చర్యలు తీసుకోండి



సమావేశానికి హాజరైన అధికారులు



భూసేకరణపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరురూరల్: జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన భూముల కేటాయింపుపై సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో అధికారులతో భూసేకరణపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రైల్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, బుచ్చిరెడ్డిపాళెం-దగదర్తి రోడ్డు, గెలకపాడు-వీరాయపాళెం వాటర్ పైపులకు సంబంధించి విరువూరు గ్రామంలో భూ సేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే రామాయపట్నం పోర్టు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలపై సమీక్షించారు. బద్వేలు-నెల్లూరు ఫేజ్- 1, ఫేజ్- 2లకు సంబంధించి భూసేకరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకుని పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టు ఫేజ్-3, వివిధ అటవీ అనుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడ్రోజులపాటు తెలుగు భాషోత్సవాలు

నెల్లూరు(బృందావనం): పుర మందిరంలో వచ్చే ఆగస్టు 29, 30, 31వ తేదీల్లో తెలుగు భాషా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగు భాష, సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ వారు గురువారం తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను కాకుటూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఆవిష్కరించినట్లు వారు నెల్లూరులో వివరించారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లా రచయితలు, రచయిత సంఘాల కూటమి సహకారంతో ఉత్సవాలు జరుగనున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సంచాలకుడు మాడభూషి సంపత్‌కుమార్, రచయితలు డాక్టర్ పెరుగు రామకృష్ణ, టేకు



తెలుగు భాషోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

మళ్ల వెంకటప్పయ్య, కేంద్ర బాలసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు జిల్లేళ్ల బాలాజీ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, సేవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

29న ప్రతిభా పురస్కారాల ప్రదానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 29న జరుగుతుందని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మూలాపేటలో ఉన్న వీర శైవకల్యాణ మండపంలో ఆదివారం ఉదయం అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లెకాపు, పల్లెరెడ్డి కులాలకు చెందిన పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, నీట్ ర్యాంకర్లకు పురస్కారాలు, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 89856 37954, 94401 87261, 92464 22315 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నిత్యావసర సరుకుల అందజేత

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు పాతపాటి విజయమోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పనిచేస్తున్న 15 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.40 వేల ఖర్చుతో నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి , కార్యదర్శి పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపినాథ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

- షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరురూరల్ : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలెక్టర్ ఆనంద్‌తో ఆయన చాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల బకాయిల చెల్లింపుపై చర్చించారు. కోవూరు నియోజకవర్గంలోని వివిధ పెండింగ్ సమస్యలను ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్పీ, జేసీ, జిల్లాస్థాయి అధికారులు

నెల్లూరు సిటీ: డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దుగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని, జిల్లాను డ్రగ్ ఫ్రీగా మార్చేందుకు కృషి చేయాలని ఎస్పీ కృష్ణ కాంత్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నగరంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి కేవీఆర్ పెట్రోల్ బంకు వరకు ర్యాలీ సాగింది. అనంతరం కస్తూర్బా కళాక్షేత్రంలో విద్యార్థులు, అధికారులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, సరదాగా మొదలైన అలవాటు చివరికి జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ విక్రయించినా లేదా ప్రోత్సహించినా 10 నుంచి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా ఉంటుందన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

నెల్లూరు (టౌన్): మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి తెలిపారు. డ్రగ్ వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని స్థానిక మూలాపేటలోని ఏనుగు సుందరరామిరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం తిరుమలరాజు, రమేష్, పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.వాణి

అతిసార వ్యాధిపై అవగాహన అవసరం

నెల్లూరు(అర్బన్): అతిసార వ్యాధిపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని వెంగళరావునగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ రీనాభారతి అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, పట్టణ ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక డైకస్ రోడ్డు, ఎస్‌బీటీ కాలనీ, వెంగళరావునగర్ తదితర ప్రాంతాల్లో గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిసార వ్యాధిపై అవగాహన కోసం ఈనెల 30 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణీ చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి కో-ఆర్డినేటర్ కొండా వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, పీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

నిరుపేద విద్యార్థులకే అడ్మిషన్లు

నెల్లూరు (టౌన్): వీఆర్ హైస్కూల్‌లో నిరుపేద విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇస్తున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్థానిక వీఆర్ హైస్కూల్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను ఆయన కుమార్తె షరిణితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఆర్ హైస్కూల్‌కు 5 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిల్లో 1,050 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చెప్పారు. వీఆర్సీ తరహాలో సిటీలో మరో 11 హైస్కూల్స్‌ను ఏడాదిలోపు సిద్ధం చేస్తామన్నారు. వచ్చేనెల 6వ తేదీ మంత్రి లోకేష్ ఈ హైస్కూల్‌ను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనూరాధ, నాయకులు విజేతరెడ్డి, బ్రహ్మంగుప్తా, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

ఎన్ఎంసీ ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న స్వీపింగ్ వాహనాలు



అలా వదిలేశారు..!

- ఎన్ఎంసీ ప్రాంగణంలో దర్శనమిస్తున్న స్వీపింగ్ వాహనాలు

నెల్లూరు సిటీ: రహదారులను శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన స్వీపింగ్ మెషీన్ వాహనాలను అధికారులు కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో అలా వదిలేశారు. స్వచ్ఛ నెల్లూరులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా వీటిని కొనుగోలు చేశారు. గత నెలరోజుల్లో విడతల వారీగా మొత్తం 26 స్వీపింగ్ మెషీన్ వాహనాలను ఎన్ఎంసీ కార్యాలయానికి వచ్చాయి. అయితే వీటిలో కేవలం పది వాహనాలను మాత్రమే వినియోగిస్తున్నారు. మిగిలిన 16 స్వీపింగ్ మెషీన్ వాహనాలు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. వీటిని వినియోగంలోకి ఎప్పుడు తీసుకొస్తారో, రోడ్లు శుభ్రం చేసేదెప్పుడా అని నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒక్కో వాహనం ఖరీదు మోడల్‌ను బట్టి రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. స్వచ్ఛ నెల్లూరు దిశగా అడుగులు వేయాలనే లక్ష్యం నెరవేర్చేందుకు ఈ స్వీపింగ్ మెషీన్లు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. అయితే ఎన్ఎంసీ ప్రాంగణంలో ఉన్న 16 స్వీపింగ్ వాహనాలను వీలైనంత త్వరగా రోడ్లపైకి తీసుకొచ్చి వినియోగించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎన్ఎంసీ ఎస్ఈ రమ్మోహన్‌రావును వివరణ కోరగా 16 స్వీపింగ్ వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ఆ ప్రక్రియ పూర్తి కాగానే వాటిని వినియోగిస్తామని సమాధానమిచ్చారు.

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

- కమిషనర్ నందన్

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో లేఅవుట్‌ల ఏర్పాటు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏఎమ్మార్ లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే జరుగుతున్నాయా.. అనేది పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి చార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



నూతన భవన నిర్మాణాలకు అనుమతులపై ఆరాతీస్తున్న కమిషనర్ నందన్

ప్రతిభావంతులకు సత్కారం

నెల్లూరు (టౌన్): స్థానిక అన్నమయ్య సర్కిల్‌లోని ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రమౌళి హాజరై, మాట్లాడారు. విద్యార్థి దశలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి మంచి భవితకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రాఫిట్ షూ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కంపెనీ ఆధ్వర్యంలో తొలిసారిగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంస్థ ఏరియ మేనేజర్ బాబూరావు, సిబ్బంది వెంకటేష్, చంద్ర, బాషా, లోకేష్ పాల్గొన్నారు.



అవెన్యూస్‌లో సీసీఏ ఇన్వెస్టిచర్ వేడుక

నెల్లూరు (టౌన్): స్థానిక బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ స్కూల్లో సీసీఏ ఇన్వెస్టిచర్(కో-కరిక్యులర్ యాక్టివిటీస్) వేడుక, క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా న్యూరాలజిస్టు బిందు మీనన్ హాజరై, మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. డీన్ కళాకృష్ణస్వామి, కరెస్పాండెంట్ కృష్ణ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేతసంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొన్నారు.



ఘనంగా పర్వతరెడ్డి జన్మదిన వేడుకలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ నగర ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నగరంలోని ప్రతి డివిజన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సాయిబాబా మందిరంలో పర్వతరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిటీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన యువతకు పర్వతరెడ్డి సర్టిఫికెట్లను అందించి అభినందించారు.

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు పర్వతరెడ్డి లోకేష్‌రెడ్డి, చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వీఆర్సీ సెంటర్‌లోని వినాయకస్వామి ఆలయంలో 108 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి చారిటీస్‌లో పర్వతరెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి హాజరై, కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.
- చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో 16వ డివిజన్ ఇన్‌చార్జి సగిలి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో పర్వతరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున హాజరై కేక్ కట్ చేశారు. మెట్టు శశిధర్‌రెడ్డి, రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మణి, సాంబ, మస్తాన్, ముదిరెడ్డి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.
- వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో పర్వతరెడ్డి పుట్టినరోజును 53వ డివిజన్ ఇన్‌చార్జి వెంగళరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు విద్యాసామగ్రిని అందజేశారు.
- మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 53 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం 300 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి చిల్డ్రన్స్ పార్కు నుంచి సిటీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి పర్వతరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

- 44వ డివిజన్‌లో కార్పొరేటర్ నీలి రాఘవరావు ఆధ్వర్యంలో 300 మంది మహిళలకు చంద్రశేఖర్‌రెడ్డి చీరలను అందజేశారు.
- 46వ డివిజన్‌లో కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ ఆధ్వర్యంలో స్థానిక అనితా హాల్ సెంటర్‌లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై కేక్‌ను కట్ చేశారు.
- పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. కార్పొరేటర్లు వేలూరు మహేష్, నీలి రాఘవ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో 216 టెంకాయలు కొట్టారు.
- పార్టీ నేత యస్దాని ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌రెడ్డిపై రాసిన పాటకు సంబంధించిన సీడీని ఆవిష్కరించారు. అనంతరం మద్రాస్ బస్టాండ్ వద్ద 300 మందికి ద్రాక్ష జ్యూస్ పంపిణీ చేశారు.
- గుప్తా పార్కు సెంటర్‌లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 530 మంది మహిళలకు చీరలు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.
- రంగనాయకులపేటలో 52వ డివిజన్ ఇన్‌చార్జి మహబూబ్‌బాషా, కో-ఆర్డినేటర్ కందుకూరి రమేష్ ఆధ్వర్యంలో పర్వతరెడ్డి తనయుడు రాణా ప్రమోద్ రెడ్డి కేక్ కటింగ్ చేశారు. అనంతరం మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు.
- రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్వతరెడ్డి సతీమణి ప్రవీణ, తనయుడు రాణా ప్రమోద్‌రెడ్డి, కుమార్తె చంద్రహాసలు కేక్ కటింగ్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.
- రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, ఉదయ్, జైన్, సన్నీ ఆధ్వర్యంలో 53 కేజీల భారీ కేక్‌ను చంద్రశేఖర్‌రెడ్డి గురువారం రాత్రి కట్ చేశారు.
- 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో భారీ గజమాలతో పర్వతరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.
- **నెల్లూరు(బృందావనం):** స్థానిక రాజేంద్రనగర్ కుక్కలగుంటలో ఉన్న మురళీకృష్ణ మందిరంలో జమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత 101 టెంకాయలు కొట్టి 200 మందికి ప్రసాద వితరణ చేశారు. అలాగే కేక్ కటింగ్ జరిపించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కుంచాల శ్రీనివాసులు, ఖజానా వెంకటశేషయ్య ఆచారి, సదా గోపి, కంచిపురం శంకర్, లాలాపేట సుధీర్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పార్టీ నాయకులు



గాంధీ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యాసామగ్రి పంపిణీ

క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో ఆధార్ డ్రైవ్



నెల్లూరు సిటీ: బీవీనగర్‌లోని మిషన్ ఫర్ చారిటీ వృద్ధాశ్రమంలో ప్రత్యేక ఆధార్ నమోదు డ్రైవ్‌ను గురువారం నిర్వహించారు. ఆర్డీఓ అనూష, రూరల్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ పాల్గొని, వృద్ధులకు ఆధార్ నమోదు చేయించారు. ఆశ్రమంలో మొత్తం 47 మంది అనాథ వృద్ధుల కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

వాకర్స్‌కు మాత్రల కిట్ పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గుండెపోటు ప్రాథమిక చికిత్స మాత్రల కిట్‌ను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిలారి శ్రీనివాసులు నాయుడు, గువ్వల నారాయణరెడ్డి మాట్లాడుతూ శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేతలు బయ్యా వాసు, బయ్యా రవి సహకారంతో కార్డియాలజిస్ట్ సీఎస్ శ్రీనివాసరాజు సూచనలతో వాకర్స్‌కు 500 కిట్లు పంపిణీ చేశామన్నారు. అసోసియేషన్ కోశాధికారి మాగంటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ 203 ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్యనాయుడు, బెల్లం చెంచయ్య, నసీర్ అహ్మద్, బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కె.వెంకటరమణ, బి.భాస్కరనాయుడు, రత్నయ్య, యు.గోవర్ధన్, మహేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు సిటీ: అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని 108 సాయంతో ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు రెవెన్యూ అధికారులు వేదాయపాళెం పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సుందరయ్య కాలనీ సమీపంలోని జాతీయ రహదారి పక్కన గుర్తుతెలియని వ్యక్తి(35) అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. 108 సాయంతో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 25న మృతిచెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆక్రమణలపై చర్యలు

వెంకటాచలం : మండలంలోని కనుపూరు చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆక్రమణల కారణంగా ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఇటీవల ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. దీంతో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కనుపూరు చెరువు విస్తీర్ణం చుట్టూ జేసీబీ యంత్రంతో తవ్వించి, హద్దులు ఏర్పాటు చేస్తున్నారు.

రామలింగేశ్వరుని హుండీ కానుకల లెక్కింపు

విడవలూరు: మండలం రామతీర్థం గ్రామంలో కొలువైన రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకల లెక్కింపును ఈఓ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.4,18,853లు వచ్చిందన్నారు. గతేడాదితో పోల్చుకుంటే రూ.3,851 రాబడి తగ్గిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బెల్లం కొండ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లికి విశేష పూజలు



విడవలూరు: విడవలూరు గ్రామ దేవతగా కొలువైన అంకమ్మతల్లికి 14వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అర్చకుడు కొర్నా గిరి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం పూలంగా సేవ గావించారు. రాత్రి పల్లకిసేవను వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయకర్తలుగా డాక్టర్లు సాయిబాబా- మస్తానమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూ కేటాయింపులపై చర్యలు తీసుకోండి



సమావేశానికి హాజరైన అధికారులు



భూసేకరణపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరురూరల్: జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన భూముల కేటాయింపుపై సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో అధికారులతో భూసేకరణపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రైల్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, బుచ్చిరెడ్డిపాళెం-దగదర్తి రోడ్డు, గెలకపాడు-వీరాయపాళెం వాటర్ పైపులకు సంబంధించి విరువూరు గ్రామంలో భూ సేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే రామాయపట్నం పోర్టు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు అవసరమైన భూమి వివరాలపై సమీక్షించారు. బద్వేలు-నెల్లూరు ఫేజ్- 1, ఫేజ్- 2లకు సంబంధించి భూసేకరణ పనులపై వివరాలు అడిగి తెలుసుకుని పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టు ఫేజ్-3, వివిధ అటవీ అనుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడ్రోజులపాటు తెలుగు భాషోత్సవాలు



తెలుగు భాషోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పుర మందిరంలో వచ్చే ఆగస్టు 29, 30, 31వ తేదీల్లో తెలుగు భాషా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగు భాష, సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ వారు గురువారం తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను కాకుటూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఆవిష్కరించినట్లు వారు నెల్లూరులో వివరించారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లా రచయితలు, రచయిత సంఘాల కూటమి సహకారంతో ఉత్సవాలు జరుగనున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సంచాలకుడు మాడభూషి సంపత్‌కుమార్, రచయితలు డాక్టర్ పెరుగు రామకృష్ణ, టేకుమళ్ల వెంకటప్పయ్య, కేంద్ర బాలసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు జిల్లేళ్ల బాలాజీ, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, సేవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్పీ, జేసీ, జిల్లాస్థాయి అధికారులు

నెల్లూరు సిటీ: డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దుగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని, జిల్లాను డ్రగ్ ఫ్రీగా మార్చేందుకు కృషి చేయాలని ఎస్పీ కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నగరంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి కేవీఆర్ పెట్రోల్ బంకు వరకు ర్యాలీ సాగింది. అనంతరం కస్తూర్బా కళాక్షేత్రంలో విద్యార్థులు, అధికారులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, సరదాగా మొదలైన అలవాటు చివరికి జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ విక్రయించినా లేదా ప్రోత్సహించినా 10 నుంచి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా ఉంటుందన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

నెల్లూరు (టౌన్): మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి తెలిపారు. డ్రగ్ వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని స్థానిక మూలాపేటలోని ఏనుగు సుందరరామిరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం తిరుమలరాజు, రమేష్, పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.వాణి

అతిసార వ్యాధిపై అవగాహన అవసరం



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

నెల్లూరు(అర్బన్): అతిసార వ్యాధిపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని వెంగళరావునగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్ రీనాభారతి అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్, పట్టణ ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక డైకస్ రోడ్డు, ఎన్‌టీటీ కాలనీ, వెంగళరావునగర్ తదితర ప్రాంతాల్లో గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిసార వ్యాధిపై అవగాహన కోసం ఈనెల 30 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణీ చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి కో-ఆర్డినేటర్ కొండా వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, పీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకే అడ్మిషన్లు



రికార్డులు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు (టౌన్): వీఆర్ హైస్కూల్‌లో నిరుపేద విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇస్తున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్థానిక వీఆర్ హైస్కూల్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను ఆయన కుమార్తె షరిణితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఆర్ హైస్కూల్‌కు 5 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిల్లో 1,050 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చెప్పారు. వీఆర్సీ తరహాలో సిటీలో మరో 11 హైస్కూల్స్‌ను ఏడాదిలోపు సిద్ధం చేస్తామన్నారు. వచ్చేనెల 6వ తేదీ మంత్రి లోకేష్ ఈ హైస్కూల్‌ను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనూరాధ, నాయకులు విజేతరెడ్డి, బ్రహ్మంగుప్తా, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

29న ప్రతిభా పురస్కారాల ప్రదానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఈనెల 29న జరుగుతుందని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని మూలాపేటలో ఉన్న వీర శైవకల్యాణ మండపంలో ఆదివారం ఉదయం అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లికాపు, పల్లెరెడ్డి కులాలకు చెందిన పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు, నీట్ ర్యాంకర్లకు పురస్కారాలు, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 89856 37954, 94401 87261, 92464 22315 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నిత్యావసర సరుకుల అందజేత

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు పాతపాటి విజయమోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పనిచేస్తున్న 15 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.40 వేల ఖర్చుతో నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి , కార్యదర్శి పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపినాథ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌తో కోవూరు ఎమ్మెల్యే భేటీ

- షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పరిష్కారానికి వినతి

నెల్లూరురూరల్ : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలెక్టర్ ఆనంద్‌తో ఆయన చాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల బకాయిల చెల్లింపుపై చర్చించారు. కోవూరు నియోజకవర్గంలోని వివిధ పెండింగ్ సమస్యలను ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

ఎస్ఎంసీ ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న స్వీపింగ్ వాహనాలు



అలా వదిలేశారు..!

- ఎస్ఎంసీ ప్రాంగణంలో దర్శనమిస్తున్న స్వీపింగ్ వాహనాలు

నెల్లూరు సిటీ: రహదారులను శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన స్వీపింగ్ మెషీన్ వాహనాలను అధికారులు కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో అలా వదిలేశారు. స్వచ్ఛ నెల్లూరులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా వీటిని కొనుగోలు చేశారు. గత నెలలో జుల్లో విడతల వారీగా మొత్తం 26 స్వీపింగ్ మెషీన్ వాహనాలను ఎస్ఎంసీ కార్యాలయానికి వచ్చాయి. అయితే వీటిలో కేవలం పది వాహనాలను మాత్రమే వినియోగిస్తున్నారు. మిగిలిన 16 స్వీపింగ్ మెషీన్ వాహనాలు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. వీటిని వినియోగంలోకి ఎప్పుడు తీసుకొస్తారో, రోడ్లు శుభ్రం చేసేదెప్పుడా అని నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒక్కో వాహనం ఖరీదు మోడల్‌ను బట్టి రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. స్వచ్ఛ నెల్లూరు దిశగా అడుగులు వేయాలనే లక్ష్యం నెరవేర్చేందుకు ఈ స్వీపింగ్ మెషీన్లు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. అయితే ఎస్ఎంసీ ప్రాంగణంలో ఉన్న 16 స్వీపింగ్ వాహనాలను వీలైనంత త్వరగా రోడ్డుపైకి తీసుకొచ్చి వినియోగించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎస్ఎంసీ ఎస్ఈ రమ్మోహన్‌రావును వివరణ కోరగా 16 స్వీపింగ్ వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ఆ ప్రక్రియ పూర్తి కాగానే వాటిని వినియోగిస్తామని సమాధానమిచ్చారు.

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

- కమిషనర్ నందన్



నూతన భవన నిర్మాణాలకు అనుమతులపై ఆరాతీస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలో లేఅవుట్ల ఏర్పాటు, నూతన భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూలాపేట, ఖుద్దూస్ నగర్, సవరాల వీధి, మినీ బైపాస్, ఏఎమ్మార్ లేఅవుట్ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని వివిధ భవనాలకు ఉన్న అనుమతులు, నిర్మాణ పరిధిని కమిషనర్ కొలతలు వేయించి పోల్చి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని అన్ని నిర్మాణాలు అనుమతుల మేరకే జరుగుతున్నాయా.. అనేది పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. అనధికార కట్టడాలు, అనుమతులు అతిక్రమించిన భవనాలకు నోటీసులు జారీ చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ చేపడుతున్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులను హెచ్చరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సత్కారం



నెల్లూరు (టౌన్): స్థానిక అన్నమయ్య సర్కిల్‌లోని ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రమౌళి హాజరై, మాట్లాడారు. విద్యార్థి దశలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి మంచి భవితకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రాఫిట్ షూ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కంపెనీ ఆధ్వర్యంలో తొలిసారిగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంస్థ ఏరియ మేనేజర్ బాబూరావు, సిబ్బంది వెంకటేష్, చంద్ర, బాషా, లోకేష్ పాల్గొన్నారు.

అవెన్యూస్‌లో సీసీఏ ఇన్వెస్టిచర్ వేడుక



నెల్లూరు (టౌన్): స్థానిక బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ స్కూల్లో సీసీఏ ఇన్వెస్టిచర్(కో-కరిక్యులర్ యాక్టివిటీస్) వేడుక, క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా న్యూరాలజిస్టు బిందు మీనన్ హాజరై, మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. డీన్ కళాకృష్ణస్వామి, కరెస్పాండెంట్ కృష్ణ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేతసంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా పర్వతరెడ్డి జన్మదిన వేడుకలు



సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ నగర ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నగరంలోని ప్రతి డివిజన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సాయిబాబా మందిరంలో పర్వతరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిటీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన యువతకు పర్వతరెడ్డి సర్టిఫికెట్లను అందించి అభినందించారు.

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు పర్వతరెడ్డి లోకేష్‌రెడ్డి, చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వీఆర్సీ సెంటర్‌లోని వినాయకస్వామి ఆలయంలో 108 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి చారిటీస్‌లో పర్వతరెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి హాజరై, కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.
- చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో 16వ డివిజన్ ఇన్‌చార్జి సగిలి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో పర్వతరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున హాజరై కేక్ కట్ చేశారు. మెట్టు శశిధర్‌రెడ్డి, రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మణి, సాంబ, మస్తాన్, ముదిరెడ్డి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.
- వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో పర్వతరెడ్డి పుట్టినరోజును 53వ డివిజన్ ఇన్‌చార్జి వెంగళరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు విద్యాసామగ్రిని అందజేశారు.
- మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 53 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం 300 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి చిల్డ్రన్స్ పార్కు నుంచి సిటీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి పర్వతరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
- 44వ డివిజన్‌లో కార్పొరేటర్ నీలి రాఘవరావు ఆధ్వర్యంలో 300 మంది మహిళలకు చంద్రశేఖర్‌రెడ్డి చీరలను అందజేశారు.
- 46వ డివిజన్‌లో కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ ఆధ్వర్యంలో స్థానిక అనితా హాల్ సెంటర్‌లో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై కేక్‌ను కట్ చేశారు.
- పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. కార్పొరేటర్లు వేలూరు మహేష్, నీలి రాఘవ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో 216 టెంకాయలు కొట్టారు.
- పార్టీ నేత యస్దాని ఆధ్వర్యంలో చంద్రశేఖర్‌రెడ్డిపై రాసిన పాటకు సంబంధించిన సీడీని ఆవిష్కరించారు. అనంతరం మద్రాస్ బస్టాండ్ వద్ద 300 మందికి ద్రాక్ష జ్యూస్ పంపిణీ చేశారు.
- గుప్తా పార్కు సెంటర్‌లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 530 మంది మహిళలకు చీరలు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.
- రంగనాయకులపేటలో 52వ డివిజన్ ఇన్‌చార్జి మహబూబ్‌బాషా, కో-ఆర్డినేటర్ కందుకూరి రమేష్ ఆధ్వర్యంలో పర్వతరెడ్డి తనయుడు రాణా ప్రమోద్‌రెడ్డి కేక్ కటింగ్ చేశారు. అనంతరం మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు.
- రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్వతరెడ్డి సతీమణి ప్రవీణ, తనయుడు రాణా ప్రమోద్‌రెడ్డి, కుమార్తె చంద్రహాసలు కేక్ కటింగ్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.
- రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, ఉదయ్, జైన్, సన్నీ ఆధ్వర్యంలో 53 కేజీల భారీ కేక్‌ను చంద్రశేఖర్‌రెడ్డి గురువారం రాత్రి కట్ చేశారు.
- 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో భారీ గజమాలతో పర్వతరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.
- నెల్లూరు(బృందావనం): స్థానిక రాజేంద్రనగర్ కుక్కలగుంటలో ఉన్న మురళీకృష్ణ మందిరంలో జమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత 101 టెంకాయలు కొట్టి 200 మందికి ప్రసాద వితరణ చేశారు. అలాగే కేక్ కటింగ్ జరిపించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కుంచాల శ్రీనివాసులు, ఖజానా వెంకటశేషయ్య ఆచారి, సదాగోపి, కంచిపురం శంకర్, లాలాపేట సుధీర్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పార్టీ నాయకులు



గాంధీ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యాసామగ్రి పంపిణీ